ఎమ్మెల్సీ కవితను కలిసిన నాయకులు

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 28: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేశ్ రెడ్డి శుక్రవారం ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ బలోపేతం చేసే అంశాల పైన చర్చించినట్లు తెలిపారు. రమణ్, అవినాశ్, శివ తదితరులు ఉన్నారు.

శారదానగర్‌లో అగ్నిప్రమాదం

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

హయత్‌నగర్, ఫిబ్రవరి 28: హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్‌లో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. శారదానగర్‌లో చెత్త చెదారానికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో ఎండిన చెట్లకు, గడ్డికి నిప్పంటుకోవడంతో ఎగిసిపడుతూ పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం

ఆర్కే పురం, ఫిబ్రవరి 28: సరూర్‌నగర్ డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ తెలిపారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ ఈఈ శ్రీనివాస్, ఏఈ ప్రశాంతితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పెండింగ్ పనులు, రెగ్యులర్ మెయింటెనెన్స్ పనులపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్ సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. అవసరం ఉన్న ప్రతి కాలనీలో అభివృద్ధి పనులను చేపడుతూ ప్రజాధనం వృథా కాకుండా చూస్తున్నామన్నారు. నిరంతరం ప్రజలక అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి పాటుపడుతున్నామన్నారు.

అసమర్థ సీఎం రేవంత్‌రెడ్డి

- ముఖ్యమంత్రి మాటలకు చేతలకు పొంతన లేదు..
- అధికారులు బాగా పనిచేయండి
- నీటి సమస్య తలెత్తకుండా చూడాలి
- సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంపేట్ ఫిబ్రవరి 28 : వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. మహేశ్వరం మండలాభివృద్ధిపై వివిధ శాఖల అధికారుల తో శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వచ్చినట్లుగా ప్రస్తుతం మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గతంలో మిషన్ భగీరథ నీళ్లు 80 శాతం వస్తే ఇప్పుడు మాత్రం 40 శాతం మాత్రమే వస్తున్నాయని వివరించారు. దీంతో గ్రామాల్లో నీటి సమస్య ఉత్పన్నమవుతుందని అధికారులు తెలిపారు. గ్రామ పంచాయతీలకు మెయింటెనెన్స్ డబ్బులు కూడా ఇవ్వడం లేదని గ్రామ కార్యదర్శులు ఆందోళన వ్యక్తం చేశారు. తామే డబ్బులు పెట్టుకోవాల్సి వస్తుందన్నారు. వేసవిలో నీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి మాట్లాడుతానని ఎమ్మెల్యే వారికి తెలిపారు. ఏ గ్రామంలో ఎక్కువ నీటి సమస్య ఉందో గుర్తించాలని ఆమె అధికారులను ఆదేశించారు. బోర్లను రిపేర్ చేయించుకోవాలని సూచించారు. నీటి సామర్థ్యాన్ని పెంచడానికి మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడతానని తెలిపారు.

నిధులు కేటాయించండి..

ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలన్నారు. పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని పేర్కొన్నారు. పనిచేసిన డబ్బులు కూడా ఇవ్వకపోతే ఎలా అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వం సమస్యలను గాలికి వదిలేసిందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. తన వల్ల ఎలాంటి రాజకీయ ఒత్తిడి ఉండదని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆమె సూచించారు. శ్మశాన వాటికలలో సమస్యలు ఉన్నాయన్నారు. అధికారులు బాగా పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అర్హత ఉన్న ఉన్నవారు ఏ పార్టీ వారైనా సరే ప్రభుత్వ పథకాలు అందించవలసిన బాధ్యత ఉందన్నారు. నిజమైన లబ్ధిదారులను గుర్తించకుండా తమ పార్టీ వారికి ఇస్తామని మూర్ఖంగా వ్యవహరించకూడదన్నారు. గత ప్రభుత్వంలో వ్యవసాయానికి సంబంధించి రైతుబంధు ఇచ్చామన్నారు. ఇప్పటివరకు మండలంలో ఎన్ని ఎకరాలకు రైతు భరోసా ఇచ్చారు.. లెక్కలు లేవన్నారు.

జాబితా ఇవ్వండి..

సీఎం రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు ఎక్కడ పొంతన లేదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆరోపించారు. నాలుగు ఎకరాలు ఉన్న రైతులందరికీ రైతు భరోసా వేశామని ఊకదంపుడు ఉపన్యాసాలు కొడుతూనే ఉన్నారన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ప్రపోజల్ మాత్రం తీసుకున్నారు తప్ప ఎంత మందిని ఎంపిక చేసింద్రు అనేది ఇంకా నిర్ధారణ లేదన్నారు. పది సంవత్సరాల కాలంలో రైతులకు ఎన్ని డబ్బులు వేశాం.. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్ని డబ్బులు వేశారు తనకు జాబితా కావాలని వ్యవసాయ అధికారులను ఎమ్మెల్యే అడిగారు. ప్రతి గ్రామ పంచాయతీకి వెళ్లి వివరాలను తీసుకుంటామని వారు తెలిపారు. రాజకీయ ఒత్తిడిల కారణంగా అధికారులు ఇబ్బంది పడుతున్న విషయం తనకు తెలుసునని ఆమె అన్నారు. అధికారులు బాగా పనిచేసి భవిష్యత్‌కు బాటలు వేయాలని సూచించారు. నిధుల విషయంలో ముఖ్యమంత్రి, మంత్రులతో మాట్లాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శైలజా రెడ్డి, ఆర్ఐ స్వర్ణకుమారి, డీఈ వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

వేతనాలు ఇవ్వడం లేదని వినతి..

మండలాల్లో, ఈ గ్రామపంచాయల్లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు మూడు నెలల నుంచి వేతనాలు ఇవ్వడం లేదని కంప్యూటర్ ఆపరేటర్లు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. మార్చి 3 నుంచి విధులకు హాజరు కాలేమని ఆమెకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయాన్ని కలెక్టర్ తో మాట్లాడతానని ఎమ్మెల్యే వారికి భరోసా కల్పించారు. వేతనాలు ఇప్పించే విధంగా తాను చొరవ తీసుకుంటానని తెలిపారు.

రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలి

వనస్థలిపురం, ఫిబ్రవరి 28 : బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ సాహెబ్‌నగర్ పరిధిలోని సర్వే నెంబర్ 201/1లో రిజిస్ట్రేషన్లు పునరుద్ధరించాలని బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి కోరారు. శుక్రవారం కాలనీ సంక్షేమ సంఘాల నాయకులతో కలిసి డీఎఫ్‌వో సుధాకర్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఆ సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని గుర్రంగూడ రేంజి ఫారెస్ట్ అధికారి సబ్ రిజిస్ట్రార్‌కు లేక రాశారన్నారు. దీంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయన్నారు. దీనిపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అటవీ శాఖ ఉన్నతాధికారులకు లేఖలు రాయడంతోపాటు, అక్కడ ఉన్న 77ఎకరాల బూమి ఫారెస్ట్‌ది కాదని, గతంలో ఎన్‌వోసీ కూడా ఇచ్చారన్నారు. దాంతోపాటు 118 జీవో కింద కాలనీవాసులకు కన్వీనియన్స్ డీడ్‌లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారని, ఇలాంటి సమస్యలు తీసుకురావద్దని విజ్ఞప్తి చేశారు. స్పందించిన డిఎఫ్‌వో దీనిపై రేంజ్ అధికారికి లేఖ రాస్తామని, త్వరలోనే రిజిస్ట్రేషన్లు పునరుద్ధరణ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.బీఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, ఎస్‌కేడీ నగర్ కాలనీ గౌరవ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం

కందుకూరు ,ఫిబ్రవరి. 28 : బీఆర్ఎస్‌కు ఉజ్వల భవిష్యత్ ఉందని నల్లగొండ మాజీ శాసనసభ్యుడు కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని దెబ్బడగూడ మాజీ సర్పంచ్ ద్యారంగుల జంగయ్య, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కంద పెద్ద నరసింహులు, శుక్రవారం ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని తెలిపారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని, 14 నెలలు గడుస్తున్న హామీలు నెరవేర్చడంలో విఫలమైనట్లు పేర్కొన్నారు. ఆరు గ్యారంటీలు నెరవేర్చే వరకు ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరారు. పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రతిపక్షాలు విమర్శిస్తుంటే అధికార పార్టీ జీర్ణించుకోలేక కక్ష కడుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు రావిచెట్టు శీను, బుర్ర చింటూ ,పంది కృష్ణయ్య , ఏర్పుల గణేశ్ పాల్గొన్నారు

బాలికల హాస్టల్‌కు వాటర్ ప్యూరిఫైర్ అందజేత

వసతి గృహానికి వాటర్ ప్యూరిఫైర్ అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి

మన్సూరాబాద్, ఫిబ్రవరి 28: బీసీ బాలికల వసతి గృహంలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తానని ఎమ్మెల్యే దేవీ రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. మన్సూరాబాద్ డివిజన్ చిత్ర సినిమా కాలనీలోని బీసీ బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఆయన పరిశీలించి సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకుగాను చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ముందస్తుగా బీసీ హాస్టల్‌కు వాటర్ ప్యూరిఫైర్ అందజేస్తున్నట్లు తెలిపారు. త్వరలో జరగబోయే వార్షిక పరీక్షలకు సిద్ధమై మంచి ఫలితాలను రాబట్టాలని సూచించారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లా రెడ్డి, నాయకులు పోచబోయిన జగదీశ్ యాదవ్, టంగుటూరి నాగరాజు, జక్కిడి రఘువీర్ రెడ్డి, సూరజ్‌యజ్ఞని, విజయ భాస్కర్ రెడ్డి, సిద్ధగోని జగదీశ్‌గౌడ్, ఆనంద్ సిబ్బంది రమేశ్, సంధ్య, విఠల్ పాల్గొన్నారు.

రాక్‌టౌన్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీ వాసులు

మన్సూరాబాద్, ఫిబ్రవరి 28: నాగోల్ డివిజన్ పరిధి రాక్ టౌన్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డికి కాలనీ అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న పెండింగ్ పనులను త్వరలో పరిష్కరింప చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యలను స్వయంగా పరిశీలించేందుకే కాలనీలలో ఉదయం మార్నింగ్ వాక్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు పాల్వాయి రామ్ రెడ్డి, కాలనీవాసులు సంజీవరెడ్డి, కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా దంపతుల 50వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుమల తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు.

–ఎల్బీనగర్,ఫిబ్రవరి 28

తెలంగాణ జైళ్ల శాఖ దేశానికే రోల్ మోడల్

సామాగ్రిని అందజేస్తున్న తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ డైరెక్టర్ శ్రీనివాసరావు డీజీ సౌమ్య మిశ్రా

సైదాబాద్ ఫిబ్రవరి 28: దేశంలోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో తెలంగాణ జైళ్ల శాఖ అగ్రగామిగా ఉందని తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్, తెలంగాణ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు చైర్మన్ వీవీ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం చంచల్‌గూడ జైళ్ల శాఖ ఆవరణంలోని సికా ఆడిటోరియంలో జరిగిన జైళ్ల శాఖ సిబ్బందికి ఆధునిక ఎలక్ట్రానిక్స్ గ్యాడ్జెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ జైళ్ల శాఖ ఎన్నో సంస్కరణ తీసుకొని వచ్చి, దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. సుమారు 50 కోట్ల రూపాయలను వెచ్చించి 3వేల కంప్యూటర్లతో పాటు ఆధునిక టెక్నాలజీ సామాగ్రిని జైళ్లకు అందజేయడం జరిగిందని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో విప్లవాత్మక మార్పులు జైళ్ల శాఖలో వచ్చాయని అన్నారు. జైళ్ల శాఖ డీజీ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ జైళ్ల శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, అందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జైళ్లలకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పరికరాలను అందజేస్తున్నామని తెలిపారు. జైళ్ల శాఖ ఐజీలు శ్రీనివాస్,రాజేశ్, డీఐజీ సంపత్, జిల్లా జైళ్ల సూపరింటెండెంట్‌లు, రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన అధికారులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న తహసీల్దార్ వీరాభాయి

మలక్ పేట ఫిబ్రవరి 28: పౌరులు ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అంబర్‌పేట తహసీల్దార్ వీరాభాయి అన్నారు. పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాత మలక్ పేట డివిజన్ లోని బీఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటుచేసిన పౌర హక్కుల చట్టాలపై అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలో పౌరులకు ప్రాథమిక హక్కులు కల్పించారని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగంచేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసీల్దార్ బలరాం సోషల్ వెల్ఫేర్ అధికారి మోహన్, నాయకులు బాబు శ్రీనివాస్, పగిల్ల నర్సింగ్ రాజు, రాజేందర్, రవి కుమార్ సత్యనారాయణ, గౌస్ పాల్గొన్నారు.

మలక్‌పేట: పౌరుల రక్షణ, హక్కుల కోసం కల్పించిన పౌర హక్కుల పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సైదాబాద్ తహసీల్దార్ జయశ్రీ సూచించారు. శుక్రవారం ముసరాంబాగ్ వాంబే కాలనీలోని కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీలకు పౌర హక్కులపై అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకునేందుకు మీ సేవ కేంద్రాల్లో డబ్బులు ఎక్కువ వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు తనకి అందాయని, ఒక్కో దరఖాస్తుకు కేవలం 45 రూపాయలు మాత్రమే చెల్లించాలని అంతకన్నా ఎక్కువ ఎవరు తీసుకున్నా దానికి సంబంధించిన రసీదును తీసుకొని తన దృష్టికి తెస్తే చట్టపరంగా వారిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

ఆయిల్ ఫామ్ పంటలతో అధిక లాభాలు

పండ్ల తోటలు పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి సురేశ్

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 28: మహేశ్వరం మండలంలోని మన్సాన్‌పల్లిలో ఉన్న వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా ఉద్యాన వన అధికారి సురేశ్ శుక్రవారం సందర్శించారు. ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు, మల్చింగ్ పువ్వులను పరిశీలించారు. డ్రిప్ సిస్టం ద్వారా తక్కువ నీటితో లాభసాటి పంటలు ఎలా పండించాలో రైతులకు వివరించారు. చీడపీడల బెడద లేకుండా తక్కువ ఖర్చుతో రైతులకు అధిక లాభాలు వచ్చే విధంగా ఆయిల్ ఫామ్ లాంటి పంటలు వేసుకోవాలని ఆయన సూచించారు. నీటి ఖర్చు చాలా తక్కువగా ఉంటుందన్నారు. పనులు చేయడానికి పెద్దగా కూలీలతో పని లేదన్నారు. ఈ పంటలు వేసుకోవడం వల్ల రైతులకు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సౌమ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో ప్రేరణ

బహుమతులు అందజేస్తున్న పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి

నమూనాను పరిశీలిస్తున్న ఏజీఎం సతీశ్, ప్రిన్సిపాల్ అనుపమ

ఆర్కే పురం, ఫిబ్రవరి 28: వైజ్ఞానిక ప్రదర్శన విద్యార్థుల్లో ప్రేరణ కలిగిస్తుందని శ్రీ త్రివేణి పాఠశాల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సరూర్‌నగర్ డివిజన్‌లోని శ్రీ త్రివేణి పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు 100కు పైగా నమూనాలను ప్రదర్శించారు. గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించి ప్రోత్సహించి వెలుగులోకి తీసుకురావడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో తోడ్పడుతాయని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ త్రివిక్రమ్, పాఠశాల కరస్పాండెంట్ సునీల్, ప్రిన్సిపాల్ యోగేశ్వరి, అకాడమిక్ కౌన్సిలర్ అంజుమ్ ఫిజ్జోది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సైన్స్‌తోనే మానవ జీవితం..

సైదాబాద్ : మానవ నిజ జీవితం సైన్స్ తో ముడిపడి ఉందని అందుకోసమే పాఠశాలలో సైన్స్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసి చిన్నారులను ప్రోత్సహిస్తున్నామని శ్రీ త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్, కరస్పాండెంట్ కర్ర గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం డాక్టర్ సి.వీ రామన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా చంపాపేట శ్రీ త్రివేణి పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఎగ్జిబిట్లను ప్రారంభించిచారు. అతిథులుగా హాజరైన విద్యావేత్త మరియా సులోచన, యశోద హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ శీలా రాళ్ల పాటి,న్యూట్రిషనిస్ట్, రచయిత నగేశ్ హాజరై ఎగ్జిబిట్లను సందర్శించి విద్యార్థులు రూపొందించిన తీరును వారు చూసి విద్యార్థులను ప్రశంసించి, అభినందించారు. ప్రిన్సిపాల్ శారద, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నమూనాలను పరిశీలిస్తున్న గోవర్ధన్ రెడ్డి

సృజనాత్మకతను వెలికితీయాలి..

హయత్‌నగర్, ఫిబ్రవరి 28 : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలని శ్రీచైతన్య స్కూల్ ఏజీఎం సతీశ్ టీచర్లకు సూచించారు. శుక్రవారం హయత్‌నగర్‌లోని సాయినగర్ శ్రీచైతన్య స్కూల్‌లో విద్యార్థులు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకొన్నారు. ముఖ్య అతిథిగా విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కాలేజీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న జి. శ్రీనివాస్‌తోపాటు ఆర్ఐ వెంకట్‌రెడ్డి హాజరయ్యారు. శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అంజనీదేవి, జోనల్ అకాడమీ కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రఘుపతి, సి–బ్యాచ్ ఇన్‌చార్జి సోమ య్య, ప్రైమరీ ఇన్‌చార్జి స్వరూపారాణి, ఏవో ప్రమో ద్, పాల్గొన్నారు.

మన్సూరాబాద్ డివిజన్‌లో..

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థులు రూపొందించిన కెమికల్ బాండింగ్, వేస్ట్ వాటర్ ప్లాంట్, భూకంపాలను గుర్తించే డిటెక్టర్, అటవీ ప్రాంత అభివృద్ధి, డ్రిప్ ఇరిగేషన్ సిస్టం తదితర నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఏజీఎం సతీశ్ మాట్లాడుతూ సీవీ రామన్ వైజ్ఞానిక శాస్త్రానికే ఒక వైద్యుడి లాగా మారిన విజ్ఞాన యోధుడని కొనియాడారు. ప్రిన్సిపాల్ అనుపమ, ఆర్ ఐ వెంకట్ రెడ్డి, జోనల్ కోఆర్డినేటర్ రఘువంశీ, డీన్ రత్నం, ఏఓ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట ఉన్నత పాఠశాలలో ..

ఎల్బీనగర్: కొత్తపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు జితేందర్ రెడ్డి , సైన్స్ టీచర్ రమేశ్ రావు ఆధ్వర్యంలో సైన్స్ ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా లయన్ డాక్టర్ విజయ రంగ జిల్లా చైర్మన్ హెల్త్ క్యాంప్స్, లయన్ జితేందర్ దేవి చైర్మన్ బచపన్ హైట్స్ అకాడమీ, హెడ్ మాస్టర్ ఆధ్వర్యంలో సీవీ రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి ప్రారంభించారు.

కొత్తపేట ఉన్నత పాఠశాలలో..

ఎగ్జిబిట్లను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

ఎస్సీ వర్గీకరణపై పునరాలోచించాలి

బడంగ్‌పేట్, ఫిబ్రవరి 28 : ఎస్సీలలోని 59 ఉపకులాల మీద అధ్యయనం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ షమీం అక్తర్‌కు తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకులు చెన్నయ్య, బేర బాలకిషన్ చెరుకు రామచందర్, బూర్గుల వెంకటేశ్వర్లు, కరణం కిషన్, మన్నె శ్రీధర్ ఆవుల సుధీర్, సత్యనారాయణ, నాగేశ్వరరావు, రమేశ్, దాసరి విశాల్, నర్సింగరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. తెలంగాణలో మాలలకు మాల ఉపకులాలకు 30 సంవత్సరాలుగా జరిగిన అన్యాయాన్ని వినిపించామన్నారు. ఎస్సీలను ఏ బీ సీ లుగా కాకుండా ఏ గ్రూపులో అత్యంత వెనుకబడిన బ్యాగరీ నేతకాని మాల, దాసరి మాల, అయ్యవారు, బైండ్ల, బుడగజంగాలు, సంచార జాతుల లాంటి ఉపకులాలను ఒక గ్రూపుగా, బీ గ్రూపులో మాల మాదిగ లను చేర్చాలని వారు కోరారు. 2011 జనాభా లెక్కలు కాకుండా 2024 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీల జనాభా 18 శాతం వరకు పెరిగిందన్నారు. మాల మాల ఉపకులాలకు, మాదిగ మాదిగ ఉపకులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి. బడ్జెట్లో 1000 కోట్లు నిధులు కేటాయించాలని కోరారు. ఎస్సీల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని కమిషన్ చైర్మన్ వివరించినట్లు తెలిపారు. అనవసరంగా తెలంగాణలో లేని ఉపకులాలను తీసుకొని వచ్చి గందరగోలం సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా ఎస్సీలలో 59 ఉపకులాలుగా చూపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సీరియల్ నెంబర్ 34 లో మాల అయ్యవారుగా చూపిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై పునరాలోచన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎస్సీలను పూర్తిగా అధ్యయనం చేయకుండానే ఎలా వర్గీకరిస్తారని వారు ప్రశ్నించారు. ఉప కులాల పరిస్థితిపై ఎవరు సరైన అధ్యయనం చేయలేదన్నారు. తప్పుడు రిపోర్టులు ఇచ్చి మోసం చేస్తున్నారని ఆరోపించారు. జనాభా లెక్కల మీద స్పష్టత రాకుండానే కాంగ్రెస్ పార్టీ హడావుడిగా తీర్మానం చేయడం భావ్యం కాదన్నారు. సీఎం రేవంత్ రెడ